విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 04 జనవరి 2025 8 పేజీలు

అగ్రహారం భూముల్లో లబ్ధిదారులకు పొజిషన్ చూపాలి

- అనర్హత పేరుతో కొత్తగా లబ్ధిదారుల లిస్టు..కుదరదు
- 22 వేల మంది లబ్ధిదారులకు రెండు సెంట్లు నివేశన స్థలం ఇవ్వాలి
- ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు లబ్ధిదారునికి ఇవ్వాలి
- లబ్ధిదారుల పక్షాన మాజీ మంత్రి బాలినేని పోరాడాలి
- 10న నివేశన స్థలాల కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా
- లబ్ధిదారులు, పేదలతో కలిసి సీపీఐ పోరాటం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గత ఎన్నికల సమయంలో అత్యధికంగా ఒంగోలు నగరంలోని పేదలకు ఇచ్చిన భూములకు పొజిషన్ చూపించాలని, అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలవంతుల లబ్ధిదారునికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఒంగోలులోని పేదలకు అగ్రహారం వద్ద ఇచ్చిన భూములను సీపీఐ ప్రకాశం జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తా నని హామీ ఇచ్చానని, హామీకి అనుగుణంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తాను ఎన్నికలలో పోటీ చేయనని పేర్కొన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రూ.200 కోట్లు నిధులు మంజూరు చేయించుకోవడమే కాకుండా అగ్రహారం వద్ద ఎకరా రూ. 35 లక్షల వంతున 280 ఎకరాలను భూమి కొనుగోలు చేశారన్నారు. ఒక్కొక్కరికి సెంటు చొప్పున 22 వేల మందికి అర్హత పత్రాలు కూడా అందించినట్టు భారీగా ప్రచారం చేసుకున్నారన్నారు. అయితే ఆ భూములలో ఇప్పటివరకు ఒక్క నిర్మాణం కూడా జరగలేదన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అనర్హులు ఉన్నారని నెపంతో లబ్ధిదారుల లిస్టును రద్దు చేసి దాని స్థానంలో మిగతా 2 లో ...

నిష్పక్షపాతంగా..

పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర-ఒంగోతలు : పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా మహిళ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు శుక్రవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించారు. 4వ రోజు 455 మంది అభ్యర్థులకు గాను 194 మంది హాజరయ్యి పాల్గొనగా, వీరిలో 123 మంది తదుపరి వ్రాత పరీక్ష కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా మిగతా 2 లో ...

నకిలీ పట్టాలపై విచారణ జరిపించాలి

అధికారులను కోరిన ఎమ్మెల్యే దామచర్ల

2 లో..

మహిళల జీవనోపాధికి చర్యలు

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. వారి జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు. పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు.యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓను ఆదేశించారు.ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు.పిజిఆర్ఎస్‌లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,డిఆర్‌డి ఏపిడి పద్మ,డిపిఓ ప్రభాకర్,మత్స్యశాఖ ఇన్చార్జ్ ఏడి తదితరులు పాల్గొన్నారు.

పేరలి పంచాయతీ సర్పంచిపై అనర్హత వేటు

- కోర్టు ఆదేశాలతో రెండో స్థానంలో ఉన్న వీరయ్యను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- వీరయ్యచే ప్రమాణస్వీకారం చేయించిన అధికారులు
- కోర్టును ఆశ్రయిస్తా : అనర్హతకు గురైన సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు

మల్లెల వెంకటేశ్వర్లు

గొర్రెముచ్చు వీరయ్య

వీరయ్యచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - కర్లపాలెం : పేరలి సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు అలియాస్ ఆదాంపై అనర్హత వేటు పడింది. వివరాల్లోకెళితే 2021 ఫిబ్రవరి 9న నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో పేరలి సర్పంచి ఎన్నికల్లో గొర్రెముచ్చు వీరయ్యపై అదే గ్రామానికి చెందిన మల్లెల వెంకటేశ్వర్లు 141 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందాడు. అయితే మల్లెల వెంకటేశ్వర్లు ఎన్నికల చెల్లదని అతని తరువాత స్థానంలో నిలిచిన గొర్రెముచ్చు వీరయ్య గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టును ఆశ్రయించారు. వీరయ్య మాట్లాడుతూ పేరలి పంచాయతీ పరిధిలో మొత్తం 12 వార్డులు ఉండగా వెంకటేశ్వర్లుకు ఏ వార్డులోనూ ఓటు హక్కు లేదని అతని ఆధార్, రేషన్, బ్యాంకు ఖాతాలు మల్లెల వెంకటేశ్వర్లు పేరుతోనే ఉన్నాయని కానీ ఓటరు జాబితాలో మాత్రం ఆయన పేరు మల్లెల ఆదాంగా ఉందంటూ ఆదాం ఓటరు కార్డును రుజువుగా సమర్పించి అతను నామినేషన్ దాఖలు చేశాడని పేర్కొన్నాడు. నామినేషన్ ఫారంలో తప్పుడు సమాచారాన్ని పొందుపరచి అధికారులను తప్పుదోవ పట్టించి మోసపూరిత విధానాలతో కుట్రచేసి గెలుపొందిన వెంకటేశ్వర్లు ఎన్నిక చెల్లదని వీరయ్య ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు గుంటూరు దృష్టికి తీసుకెళ్లాడు. విచారణ చేపట్టిన కోర్టు మల్లెల వెంకటేశ్వర్లు ఎన్నిక చెల్లదని, అతనిని సర్పంచి పదవికి అనర్హుడిగా ప్రకటించి రెండో స్థానంలో నిలిచిన వీరయ్యను సర్పంచిగా ప్రకటించాలని గత ఏడాది నవంబరు 7న తీర్పు ఇచ్చింది. తీర్పు ఇచ్చిన తరువాత అనర్హత వేటు వేయలేదంటూ వీరయ్య పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు గొర్రెముచ్చు వీరయ్యను సర్పంచిగా నియ మిస్తూ కలెక్టర్ వెంకట మురళి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

- నిరక్షరాసుడినని మోసం చేశారు
- మల్లెల వెంకటేశ్వర్లు

నాతో బాగుంటేనే కోర్టులో నా పైన కేసు వేశారని నన్ను అన్ని విధాల మోసం చేశారని సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్షరాశుడునైన నన్ను అమాయకుడిని చేసి పేరలిలో ఉన్న ఒక అగ్రకులం వ్యక్తి వెనక ఉండి ఆడిస్తున్నాడని నమ్మించి నన్ను తీవ్రంగా మోసం చేశారని దీనిపై మిగతా 2 లో ...

నకిలీ పట్టాలపై విచారణ జరిపించాలి

అధికారులను కోరిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : ఫేక్ పట్టాలపై లోతైన విచారణ జరిపించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అధికారులను కోరారు. మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ప్రాంతీయ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఒంగోలులో గ్రత వైసీపీ ప్రభుత్వం లో జరిగిన ఫేక్ పట్టాలు పైన లోత్తిన విచారణ జరిపించాలన్నారు. ఒంగోలు లో జరిగిన జరిగిన భూ కుంభకోణం పైన ఏర్పాటు చేసిన సిట్ రిపోర్ట్ పైన ప్రస్థావించగా, రెవిన్యూ మినిస్టర్, సిసోడియా,జిల్లా కలెక్టర్‌కి దేని పైన డిటైల్ రిపోర్ట్ అడగటం జరిగింది. ఒంగోలు లో గ్రత వైసీపీ ప్రభుత్వం లో జరిగిన రెవెన్యూ రికార్డ్స్ టాంపరింగ్ పైన ఫోరోన్సిక్ ఆడిట్ కోరటం జరిగింది. సుజాత నగర్ ఎండోమెంట్ ల్యాండ్ గురించి ప్రస్థావించి నివసితులకు న్యాయం చేయాలనీ కోరారు.

చంద్రబాబుకు ఎమ్మెల్యే దామచర్ల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడలోని క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థనరావు కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రికి దామచర్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిడాప్ ద్వారా ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సిడాప్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక స్వయం ఉపాధి రంగాలలో యువతీ యువకులకు మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా రెసిడెన్షియర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యనిర్వాహక సంచాలకులు కె ధన లక్ష్మి తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండది పదవ తరగతి నుండి బిటెక్ వరకు ఎదైనా కోర్సు చదివి ఉన్న వారు అర్హులని చెప్పారు. ఉచిత శిక్షణ, రవాణా, కేరీర్ కౌన్సిలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఎన్ఎస్ డి సి సర్టిఫికేట్ ఇవ్వబడునని చెప్పారు. జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన యువతీ యువకులు తమ బయోడేటాను విద్యార్హతలతో జత పరచి ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్, ఒంగోలు చిరునామాకు పంపాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 9951160149ను సంప్రదించాలని కోరారు.

దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

సయ్యద్ ఖాజా రహంతుల్లా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని బాలికల విద్య కోసం పోరాడిన ధీరవనిత, దేశంలో తొలి మహిళ టీచర్ సావిత్రిబాయి పూలే అని ఉప్పలపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఖాజా రహంతుల్లా పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉప్పలపాడు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఖాజా రంతుల్లా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు డి పున్నమ్మ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో ఉన్నటువంటి బాల్య వివాహాలు, అంటరానితనం మొదలగు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత, ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని తెలిపారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక 'విశాలాంధ్ర'

పామూరు సీఐ ఎం బీమానాయక్

విశాలాంధ్ర- సీఎస్‌పురం : నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అని పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం బీమానాయక్ అన్నారు. విశాలాంధ్ర 2025 నూతన క్యాలెండర్‌ను శుక్రవారం పామూరు సర్కిల్ కార్యాలయంలో సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక ఎన్నో ఒడిదుడుకులు, ఆటుపోట్లు ఎదుర్కొని పేదల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అన్నారు. అదే విధంగా 1952 నుంచి ప్రారంభమైనప్పటి నుంచి నేటికి ఒక్కరోజు కూడా పేపర్ ఆగిపోయిన రోజు లేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పత్రిక విశాలాంధ్ర అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, పామూరు మండల టీడీపీ నాయకులు పోకా నాయుడు, విశాలాంధ్ర రిపోర్టర్ సంగిశెట్టి పీరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు శ్రీనివాసులను పరామర్శించిన ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంకు గురై ఒంగోలు సంఘమిత్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ శుక్రవారం సంఘమిత్ర ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీపీఐ నాయకులు ఉన్నారు.

అనర్హత వేటు

(మొదటిపేజీ తరువాయి) నేను న్యాయపోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాబలంతో, ప్రజా మద్దతుతో గెలిచిన నన్ను కోర్టులను అడ్డం పెట్టుకుని కోర్టు నుంచి నాకు నోటీసులు రాకుండా అడ్డుకొని,నా వాదనలు వినకుండా నాకు నోటీసులు ఇవ్వకుండా నన్ను ఇలా అనర్హుడని చేయటం న్యాయ నిబంధనలకు విరుద్ధమని మల్లెల వెంకటేశ్వర్లు అలియాస్ ఆదాము తెలియజేశారు. నాకు చెప్పకుండానే నాతో రాజీనామా పత్రంపై సంతకం చేయించారని అధికారులపై కూడా కోర్టులో కేసు వేస్తానని ఆయన వివరించారు. ప్రజాబలం నాకే ఉందని తప్పకుండా సర్పంచ్ నేనే వస్తానని ధీమా వ్యక్తం చేశారు. తొలుత వీరు రాజకీయ ప్రత్యర్ధులుగా ఉన్నా కొంతకాలం తరువాత ఇరువురు కలిసి మంచిగానే తిరిగారు. ఇరువురు కలిసి పంచాయితీలో పలు వివాదాలను సైతం ప్రశాంతంగా చేసిన ఘటనలు ఉన్నాయి. కానీ తాజా ఘటనతో పేరలి పంచాయితీలో రాజకీయ చదరంగా వేడిక్కింది. ఈ ఘటనపై పంచాయితీలో అనేక వాదనలు వినిపిస్తున్నాయి.

నిష్పక్షపాతంగా..

(మొదటిపేజీ తరువాయి)

పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు, అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు అభ్యర్థుల వెరిఫికేషన కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలతో రావాలన్నారు. అదేవిధంగా మహిళా అభ్యర్థులకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వుంటే తప్పకుండా తెలపాలని ఎస్పీ సూచించారు. అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు.పిఇటి ఈవెంట్ లకు గర్భిణీ స్త్రీలకు మినహాయింపు ఉన్నదని, వారు మినహాయింపు

కోసం ఎస్ఎల్ పిఆర్బి కి మెయిల్ ద్వారా సంబంధిత పత్రాలు పంపాలి. ప్రతిభ, సామర్థ్యం ఆధారంగానే ఉద్యోగం వస్తుందని అభ్యర్థులు గుర్తుంచుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మిమోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉద్యో గం ఇప్పిస్తామని ఎవరైనా మోసపు మాటలు చెప్పినా డయల్-112 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఆర్ఐ లు రమేష్ కృష్ణన్, మనోహర్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, మహిళ ఎస్సైలు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రహారం భూముల్లో లబ్ధిదారులకు పొజిషన్ చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా లబ్ధిదారుల లిస్టు తయారు చేసేందుకు సమాయత్తం కావడం దుర్మార్గమన్నారు. అనర్హులు ఉంటే వారి వరికే తొలగించాలని, లబ్ధి దార్ల పూర్తి జాబితాను తొలగించటం పద్ధతి కాదని హితవు పలికారు. ప్రభుత్వాలు మారి, రాజకీయాలు మారిన పరిణామాలకు పేదలను బలి చేయటం సబబు కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలోని అత్యధిక ఇళ్ల స్థలాల పంచిన అగ్రహారం భూములలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు వంతున భూమి ఇవ్వడంతో పాటుగా, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల వంతున నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణాలలో ఒంగోలును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారులు, పేదలతో కలిసి ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు

పాతి, సిపిఐ పంపిణీ చేస్తుందని హెచ్చరించారు. లబ్ధిదారులకు సిపిఐ అండగా నిలుస్తుంది అన్నారు. నివేశిత స్థలాల కోసం ఈనెల 10వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ వద్ద లబ్ధిదారులతోపాటు, పేదలతో కలిసి ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ లబ్ధిదారులకు భూమి దక్కేవరకు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లబ్ధిదారుల పక్షాన పోరాడాలి అన్నారు. లేని పక్షంలో ప్రభుత్వంతోపాటు, బాలినేనికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈపాటికె ఒంగోలు నగరంలో నివేశిత స్థలాల కోసం పేదలు సంవత్సరాలు తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. పెరిగిన ధరలతో, పిల్లలకు చదువులు చెప్పించలేక, ఇంటి అద్దెలు చెల్లించలేక అల్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే అగ్రహారం భూములలో లబ్ధిదారులకు పొజిషన్ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ వద్ద లబ్ధిదారులతో పేదలతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వి.హనుమారెడ్డి, కె వీరారెడ్డి, నల్లూరి మురళి,ఆర్ రామకృష్ణ, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, నాయకులు ఎస్డి సలార్, ఉప్పుటూరి ప్రకాష్ రావు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రదాత, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతి సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొర్రావారిపాలెంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆధ్వర్యంలో జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా టీడీపీ నేత అనగాని శివప్రసాద్ హాజరై మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు.కేసన శంకరరావు మాట్లాడుతూ సాంఘిక దురాచారాలు ప్రబలంగా ఉన్న రోజుల్లో సావిత్రిబాయి పూలే మహిళా అక్షరాస్యత గురించి పోరాడారని చెప్పారు. ఆమె సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం పలువురు మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,ఎంఈఓలు ఆర్.శోభ చంద్, శేషు గోపాలం, బడుగు వెంకటనారాయణ, కోటేశ్వరరావు (మాస్టారు), సర్పంచ్ కేసన ముత్యాలమ్మ సోమయ్య, ఎంపీటీసీలు గుడారంకయ్య, సురేంద్ర, లుక్కా సోమేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలో మండల కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులు విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల పేద మహిళల చదువుల కోసం మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి చేసిన సేవలు మరువలేరన్నారు. ఈ కూటమి ప్రభుత్వం సావిత్రిబాయి పూలే చిత్ర పటాలను ప్రతి ప్రభుత్వ స్కూళ్లలో ఏర్పాటు చేయాలన్నారు.యువత ఆమెని ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుంటారని అలాగే జ్యోతిరావు పూలే ఆశయాల మేరకు ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని చల్లా రామయ్య కోరారు.ఈ కార్యక్రమంలో తమలపాకుల భాస్కరరావు, మార్పు మెర్సీ, కొమ్మినేని లక్ష్మీనారాయణ, ఆకురాతి విష్ణుమూర్తి,భోగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులర్పించారు.

విశాలాంధ్ర - అద్దంకి : భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఏపీ ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సింగరకొండ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సావిత్రిబాయి వేషధారణలు అతిథులను అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, విశ్రాంత ఆర్జెడి దేవపాలన, విశ్రాంత హెచ్ఎం చెన్నుపాటి రామాంజనేయులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రీ దేవి, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చెన్నుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక ఆర్టీసీ కాలనీ రోడ్డులో నివాసం ఉంటున్న కొలిశెట్టి మల్లికార్జున రావు (77) శుక్రవారం వృద్ధాప్యం సమస్యలతో మరణించగా అతని కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు పెదకాకాని శంకర నేత్రాలయమునకు సమాచారం ఇవ్వగా డాక్టర్ చింతల్ బృందం వచ్చి మృతిని కార్నియాలు సేకరించి శంకర నేత్రాలయానికి తరలించారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,సంధి రెడ్డి శ్రీనివాసరావు, రోటరీ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ చుండూరి మురళి సుధాకర్‌రావు, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం భోజన పథకం ఏర్పాటు చేసిందని ఈ పథకాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు బల్లికురవ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.సుధాకర్ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో కుసుమకుమారి, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు,మండల విద్యాశాఖ అధికారి కె.రమేష్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

స్త్రీ విద్య సామాజిక విప్లవకర్త సావిత్రిబాయి పూలే

సీడీపీఓ కృష్ణకుమారి

విశాలాంధ్ర - కొరిశపాడు : సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీలకు విద్యను ప్రారంభించిన సాంస్కృతిక యోధురాలు ఆమె మహోజ్వలమైన చరిత్ర భారతదేశంలో స్త్రీల సాధికారత బాటలు వేసిన మొదటి మహిళ నాటి నుండి సమాజంలో ఆడపిల్లలకు అస్పృశులకు విద్య దూరంగా ఉండే సందర్భంలో అణగారిన వర్గాలలో ఆశా కిరణమై వెలుగునిచ్చిన ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని కొరిశపాడు ప్రాజెక్ట్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఏ.కృష్ణకుమారి అన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం కొరిశపాడు అంబేద్కర్ నగర్ ఎంపీపీ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకొని డిబిఆర్ సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల విద్యాశాఖ అధికారి ఎల్.పున్నయ్య మాట్లాడుతూ సమాజంలో దళిత, ఆదివాసి వర్గాల్లోని విద్యార్థిని, విద్యార్థులు విద్యకు దగ్గరైన పరిస్థితి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో జ్యోతిరావు పూలే ఎదుర్కొన్న అంటరానితనం, అస్పృశ్యత రూపం ఆపేందుకు తన సహ ధర్మచారిని సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి తొలి పాఠశాలను ఆమెతోనే 9 మంది విద్యార్థులతో ప్రారంభించడం విద్యాభివృద్ధికి తొలిమెట్టు భారతదేశ తొలి ఉపాధ్యాయురాలుగా పేరుందిన ఆదర్శమూర్తి అని ఆయన తెలిపారు. ప్రముఖ బుద్దిస్ట్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవతా మూర్తి సావిత్రి సావిత్రిబాయి పూలే ఒక్క ఉపాధ్యాయులుగా ఉద్యమ యోధురాలుగా తీర్చి దిద్దిన మహాత్మ పూలే ఎనదగిన కీర్తి గల వారని ఆయన తెలియజేశారు.

ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.సుశీల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అత్యంత ధైర్యశాలి తనకు తానే నిర్ణయాధికారం ఏర్పరిచే విశాల దృక్పథం కలిగిన గొప్ప మహిళని ఆమె కొనియాడారు. మండల అంబేద్కర్ యువజన సంఘాల సమైక్య అధ్యక్షులు డి.ఆంజనేయులు మాట్లాడుతూ స్త్రీలకు విద్య గలిగితేనే వారు ప్రపంచ మానవులుగా ఎదుగుతారని గుర్తించిన సామాజిక శాస్త్రవేత్త సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రత్నకుమార్, జి.ప్రకాశం, ఉపాధ్యాయురాలు కే.శాంతి కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.ఇందిర, జ్యోతి అరుణ గ్రామ పెద్దలు తదనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లకు సన్మానం చేశారు.

ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు.శుక్రవారం పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి కమిషనర్‌తో ఉపాధి హామీ పథకంకి సంబంధించిన అంశములపై ఉదయం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు అనగా ఆరు నెలల కాలంలో మండలంలో ఉపాధి హామీ పథకం అమలు గురించి విస్తారంగా చర్చించడం జరిగిందన్నారు. వీటితో పాటు ఈ ఆరు నెలలకు లక్ష్యాలను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చెరుకుపల్లి మండలంలో వేతనదారుకిస్తున్న సరాసరి వేతనం రూ.265 నుండి రూ.300ల వరకు ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వేతనదారుల సంఘములను పునర్వ్యవస్థీకరించి అర్హత కలిగిన చురుకుగా ఉండే మేట్లను నియమించాల్సిందిగా కోరారు. ఈ లక్ష్యాలు తప్పనిసరిగా చేరుకునే విధంగా సిబ్బంది చొరవ చూపాలన్నారు.లక్ష్యాలు చేరుకొని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తహసీల్దార్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లాపల్లి,కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తాహశీల్దార్ మాట్లాడుతూ భూమి ఆన్లైన్ కాకపోయినా, అడంగల్ వన్ బిలో తప్పులు ఉన్న, ఒకరు భూమి మరొకరి పేరుతో ఎక్కిన, సర్వే కొలతలు తప్పులు తదితర సమస్యలు అర్జీ రూపంలో అందిస్తే సమస్య పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ద్వారా రైతులు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరగకుండా ఒక అర్జీతోనే రైతులు భూ సమస్యలు పరిష్కరించు కోవచ్చు న్నారు. పలువురు రైతులు సమస్యలతో కూడిన అర్జీలను తహశీల్దార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్‌పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఈ నెల 5వ తేదీ ఆదివారం విజయవాడలోని గన్నవరం సమీపంలో కేశనపల్లి వద్ద జరుగనున్న హైందవ శంఖారావం సభ విజయవంతం కోసం విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో చీరాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పాలిమేర శ్రీవీరాంజనేయ దేవస్థానం నుండి ప్రారంభమైన ర్యాలీ చీరాల పుర వీధుల్లో తిరుగుతూ వేటపాలెం వరకు,అక్కడనుండి ఈపురుపాలెం వరకు సాగింది.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడుబీ మండలంలోని మైనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో చీమకుర్తి బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం డివిఎల్ నరసింహారావు పీడీ కే వనజ ఉపాధ్యాయులు ఓబుల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 04 । జనవరి । 2025

ఉచిత ఇసుక పాలసీ దక్కేది ఎప్పటికో...

విశాలాంధ్ర - వేటపాలెం : ఉచిత ఇసుక పాలసీ దక్కేది ఎప్పుడు అంటూ మండలంలోని పందిల్లపల్లి గ్రామంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచితంగా ఇసుక ఎక్కడి నుండైనా తరలించవచ్చు అని చెప్పగా,నియోజకవర్గంలో ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం కేసులు నమోదు చేయడంతో లక్షల రూపాయలు వెచ్చించి ట్రాక్టర్లు కొనుక్కొని కిస్తీలు కట్టలేక కుటుంబం గడవని స్థితిలో ఉన్నామని ఇసుక కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో ప్రతి శుక్రవారం జరిగే గ్రామ నడక కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ పల్లపోలు శ్రీనివాసరావు వారి వద్దకు చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీ అనేది నదుల నుండి మాత్రమే ఇసుక తొవ్వుకోవాలని చీరాల నియోజకవర్గంలో అలాంటి పరిస్థితి లేదని కనుక

భూ యజమానులు సంబంధిత అధికారులకు వారి పత్రాలను సమర్పించి లైసెన్సులు తీసుకోవాలని తెలిపారు.అలానే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చి ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు.అలానే స్పష్టమైన హామీ వచ్చే వరకు ఎవరు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు చేయవద్దని సూచించారు. ఇసుక కార్మికులు ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ ఎలాంటి కేసులు పెట్టకుండా ఉచిత ఇసుక పాలసీని నియోజకవర్గంలో అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బసివి రెడ్డి వరదరాజులు,పోలకం శివ నాగ ప్రసాద్,చంటి, ముంగర రాజా కోలా ప్రసాదు,కోల వెంకటేశ్వర్లు, గోవన బ్రహ్మయ్య, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,పండాది రామారావు, కోలా వెంకట సుబ్బారావు, నక్కల సాయి,బాబు, అమంచి వాసు, చెరకూరి వెంకటరమణ,తోట గోపి, పోలకం అంకమ్మ, చల్లా రవి,పల్లపోలు మహేష్, జల్లిడి ఏసు, రామిశెట్టి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలి

విశాలాంధ్ర - వేటపాలెం : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని,లక్ష్యం లేని చదువు చుక్కాని లేని నావ లాంటిదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ టెక్నాలజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, పింజల వీర విజయ్‌బాబు సూచించారు.మండలంలోని రామానగర్ గ్రామంలో ఉన్న వివేకా హై స్కూల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జెఇఇ మైన్స్,జెఇఇ అడ్వాన్స్,ఎంసెట్ వంటి పోటీ పరీక్షలు లక్ష్యంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.కార్యక్రమంలో

కరెస్పాండెంట్ సెక్రెటరీ వలేటి సుబ్బారావు,ప్రధానోపాధ్యాయులు పాటిబండ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని నాగులవరం రోడ్డులో మీనా మసీదు వద్ద స్కూల్ బస్సు శుక్రవారం ప్రమాదానికి గురైంది. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో మోటార్ సైకిస్టులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మార్కాపురం పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్ బస్సు విద్యార్థులతో వాగులవరం రోడ్డు నుంచి బయలుదేరింది. మీనా మసీదు వద్ద బస్సు రివర్స్ చేస్తుండగా వెనుక ఉన్న మోటార్ సైకిళ్లపైకి బస్సు దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో మూడు మోటార్ సైకిళ్లు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామానికి చెందిన దొండపాటి అచ్చిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అతని కాళ్లు విరిగాయి. పట్టణంలోని పదో వార్డుకు చెందిన షేక్ మస్తాన్ స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. షేక్ మస్తాన్కు ఇక్కడి వైద్యశాలలో చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు దొండపాటి అచ్చిరెడ్డిని తరలించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరారయ్యాడు. పట్టణ ఎస్ఐ ఎం సైదుబాబు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-చీమకుర్తి : విశాలాంధ్ర క్యాలెండర్‌ను చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. వీరితో పాటు చీమకుర్తి టిడిపి సీనియర్ నాయకులు పూనాటి వెంకట్రావు, కార్యకర్తలు విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

సంఘ అధ్యక్షుడు 'తాండ్ర'

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుల కోరకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు కోసం జనవరి 5వ తేదీన మంగళగిరిలో జరగనున్న మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం

తెలిపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వంచే కార్పొరేషన్ ఏర్పాటు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అడహక్ కమిటీ బైలా ఆమోదం కోసం మాజీ సైనికులు ఏర్పాటు చేస్తున్న మెగా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. 26 జిల్లాలలో మెజారిటీ మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతి నిధులు మాజీ సైనికులు నదుంబిగిం చారన్నారు. జిల్లా నుంచి మెజారిటీ యూనియన్‌ల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తాండ్ర తెలిపారు. మాజీ సైనికులకు కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ ఎటువంటి ప్రలోభాలకు లొంగని దీటైన ఏపీ స్టేట్ కమిటీ ఏర్పాటుకు రాష్ట్రంలోని మాజీ సైనిక సోదరులు అందరూ సహకరించాలని తాండ్ర పిలుపునిచ్చారు.

'హైందవ శంఖారావం'

సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : హిందూ దేవాలయాల రక్షణకు హైందవ సోదరు లంతా ఐకమత్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని హిందూ చైతన్య వేదిక మండల కో-కన్వీనర్ కోట విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి వద్ద తలపెట్టిన హైందవ శంఖారావం సభను హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ ధర్మం కొన్నాళ్లుగా దాడులకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .అన్ని భాషలకు మూలమైన సంస్కృతం మనదేశంలోనే పుట్టిందన్నారు కట్టుబొట్టు ఆచారాలు హిందూ ధర్మం నుండే మనుగడలోకి వచ్చాయన్నారు. మన హక్కుల సాధన కొరకు హైందవ శంఖారావం సభలో లక్షలాదిగా పాల్గొని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా మన ఐక్యతను చాటాల్సిన సమయం వచ్చిందన్నారు.కావున హైందవ సోదరులంతా ఈ సభలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మొక్కుబడిగా మండల సమావేశం

విశాలాంధ్ర - బల్లికురవ : మండల ప్రజా సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు వేదికైనా మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు సమావేశం మొదలవలసి ఉండగా 12 గంటలకు సమావేశం మొదలయ్యింది. సమావేశం మొదలైన గంటన్నరలోనే సమావేశం ముగిసిందంటే ప్రజా సమస్యలపై ఏ పాటి చర్చ జరిగిందో ఇట్టే అర్థమవుతుంది. సమావేశానికి హాజరైన అధికారులు వారు ముందుగా తయారు చేసుకున్న స్క్రిప్ట్ చదివి వినిపించగా కొన్ని శాఖల అధికారులు సమావేశానికి రాలేదు.పలువురు ఎంపీటీసీలు సర్పంచులు మండల సమావేశానికి దుమ్మా కొట్టడంతో సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను అడిగే వారే కరువయ్యారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుసుమకుమారి, తహశీల్దార్ రవి నాయక్, ఈవోపీఆర్డి సుమతి, జడ్పీటీసి చింతల అంజలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి,మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పామూరు సీఐని కలిసిన రజ్జబ్‌బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం బీమానాయక్‌ను ఒంగోలు టీడీపీ పార్టీ అధికారప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా శుక్రవారం పామూరు సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం బీమానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రజ్జబ్‌బాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - మార్టూరు : మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను శుక్రవారం మండలంలోని వలపర్ల గ్రామంలోని నేతాజీ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహిరా బేగం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాన ఉపాధ్యాయు రాలు సాహిరా బేగం పాఠశాలలోని ఉపాధ్యాయులులకు విద్యార్థులతో కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు.కార్యక్రమంలో నేతాజీ విద్యా సంస్థల డైరెక్టర్ సయ్యద్ కరిముల్లా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించాలి

ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఒంగోలులోనే మంచి పుస్తకం షాపు దగ్గర, బీసీ సమన్వయ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జయంతి కార్యక్రమం జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి బీసీ సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ బోట్ల సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో మహిళలు వెనుకబడి పోవడానికి కారణం ఆధునిక విద్య అందకపోవడమేనని గుర్తించి మహిళలకు దళితులకు పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య నేర్పించిన తొట్ట తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. బాలిక విద్యను వ్యతిరేకించే మూడ బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని దిక్కరించి ఎవరూ చేయని సాహసానికి ఓడి కట్టిన పూలే సావిత్రిబాయి పూలే దంపతుల స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దంపతులు 1948లో సత్యశోధకు సమాజాన్ని స్థాపించి స్త్రీలకు అణగారిన వర్గాలకు పాఠశాలలు స్థాపించి విద్యాబోధనలను నేర్పించిన ఆదర్శ దంపతులని కొనియాడారు. స్త్రీలు బహుజనులు జ్ఞానాన్ని సంపాదించనంత కాలం వారి విముక్తి సాధ్యం కాదని వారి కార్యాచరణ ద్వారా సమాజానికి సాటిన ఆదర్శ దంపతులని అన్నారు. అవమానాలను అవహేళనలను భౌతిక దాడులను ఎదుర్కొని సమాజాన్ని ముందుకు నడిపించడానికి కంకణం కట్టుకున్న ఆధునిక భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె జన్మదినం జనవరి 3 మహిళా ఉపాధ్యాయ దినంగా పాటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు టి వెంకటస్వామి, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు దుడ్డు వెంకటరావు ,ఎం జార్జి, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, యానాది సంఘం నాయకులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు, మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ నాయకులు నాగేశ్వరరావు, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ శేషమ్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు, బీసీ సమన్వయ కమిటీ నాయకులు మూట భాస్కర్, పి శ్రీనివాస్, మోటుపల్లి బాబు, ఫణిదనపు సుధాకర్, కే పెద్దన్న, కుబోయిన కోటి, కుట్టు పోయిన సురేష్, యాదవ సంఘం నాయకులు డి అప్పారావు, రచయిత పిన్నికి శ్రీనివాస్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కే పేరయ్య, ప్రజాస్వామ్యకవాదులు లింగ వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు ఎన్ వీరాంజనేయులు, ఇత్తడి రవికుమార్, న్యాయవాది పరిటాల పిచ్చియ్య తదితర సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జోహార్ సావిత్రిబాయి పూలే, పోరాడుదాం అందరికీ విద్య ఉపాధికై, పోరాడుదాం అసమానతలకు కుల వివక్షతకు వ్యతిరేకంగా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం తదంతరం ఒంగోలులోనే ఎలక్ట్రిసిటీ ఆఫీసు వద్ద ఉన్న పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, విగ్రహాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు.

కిశోర బాలికల ఎదుగుదలకు కృషి చేయాలి

విశాలాంధ్ర - వేమూరు : కిశోర బాలికల విద్య ఎదుగుదలకు పలు శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి విజయలక్ష్మి తెలియజేశారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో కిశోర బాలిక వికాసం మహిళ సంరక్షణపై కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలిక వికాస దశలలో ఎంతో సున్నితమైందని ఈ దశలో ఎక్కువగా రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు అందించాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 11నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు కిశోర వికాసం పరిధిలోకి వస్తారన్నారు. బాలికలలో స్వయం రక్షణ,ఆత్మస్థైర్యం మెరుగు పడేలా చైతన్యపరచాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ఎంతో ముఖ్యమన్నారు. ఇతర అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా కేవలం చదువుపై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలను అధి రోహించ డానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి శేఖర్, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు మార్కాపురం నియోజకవర్గ సమావేశం శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎస్.కె ఎం భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆల్ ఇండియా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు స్టాండ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆటో స్టాండ్ లకు ప్రభుత్వమే స్థలం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. చలానాల పేరుతో కార్మికుల నుండి అధిక మొత్తాలను వసూలు చేసే విధానం మానుకోవాలని అన్నారు. వ్యవసాయ రంగం తర్వాత రవాణా రంగంలోనే ఎక్కువ మంది కార్మికులు ఉపాధిని కలిగి ఉన్నారని అన్నారు. ఈలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

స్త్రీ విద్య కోసం పోరాటం చేసిన తొలి మహిళ సావిత్రి బాయి పూలే

విశాలాంధ్ర - చీరాల : స్త్రీ విద్య కోసం పోరాటం చేసిన తొలి మహిళ సావిత్రి భాయి పూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు.శుక్రవారం చీరాల ఎన్జిఓ హోంలో చీరాల బి.సీ.ఫెడరేషన్ ఆద్వర్యంలో సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం ఎన్నో అవమానాలను, ఆటుపోట్లను ఎదుర్కొని అడవాళ్లను విద్యావంతుల్ని, ఆలోచనాపరుల్ని చేయాలని సావిత్రి భాయి పూలే పరి తపించిందన్నారు.దేశాభివృద్ధి వ్యక్తి అభివృద్ధి విద్యతోనే సాధ్యమని ఎన్నో అవమానాలు ఎదుర్కొని సావిత్రి భాయి పూలే తన జీవిత పర్యంతం మహిళలకు విద్య బోధించిందన్నారు. నేటి యువతరం అనుభవిస్తున్న స్వేచ్ఛ సావిత్రి భాయి పూలే లాంటి సామాజిక సంస్కరణల పుణ్యమేనన్నారు.నేటికీ కొన్ని ప్రాంతాలలో వివక్ష ఉందని విద్యావంతుల సమాజం ఏర్పడితేనే వివక్షలు తొలగి పోతాయన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించు కోగలమని స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు ఆనాటి సమాజంతో పూలే దంపతులు పోరాడారన్నారు. సావిత్రీ భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళ ఉపాధ్యాయులు వరలక్ష్మి, కుమారి, రాధ, న్యాయవాదిలు వినీల, దివ్య, బిసి ఫెడరేషన్ నాయకులు సిహెచ్ మస్తాన్ రావు, పి.కొండయ్య, యొనుముల యానాదిరావు, పేరాల జనార్ధనరావు, వీరాస్వామి, ఆర్కె శీలం, ఊటుకూరి వెంకటేశ్వర్లు, మాచర్ల మోహనరావు, బిసి ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తల తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇంటి పరిసరాలలో వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో గృహాల వద్ద పనికిరాని కూలర్లలో, తొట్టెలలో, కొబ్బరి బొండాలలో నిలిచిన నీటిని సిబ్బంది ద్వారా తొలగించి ద్రావణాన్ని పిచికారి చేశారు. అనంతరం కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఇంటి పైన గల వాటర్ ట్యాంకులపై దోమలు జొరబడకుండా మూతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడేగా పాటించి డెంగ్యూ లాంటి వ్యాధుల భారి నుండి రక్షణ పొందగలమన్నారు. వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణ,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారత మొట్టమెదటి తొలి మహిళా ఉపాధ్యాయిని, కాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 194 వజయంతి వేడుకలు పట్టణంలోని మహాత్ముల సెంటర్ జ్యోతి రావుపూలే దంపతుల విగ్రహాలకు బీ.టీ.ఎ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సురేష్ బాబు, గడ్డం ఏలియా అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ బీ.టీ.ఎ,జాతీయ బీ.టీ.ఎ అదనపు కార్యదర్శి జి.ఏలియా మాట్లాడుతూ సావిత్రి బాయి భారత మహిళా ఉపాధ్యాయినిగా పనిచేశారన్నారు. గుదే రాజారావు మాట్లాడుతూ అతను ఆమెని తన వెనుక తలవంచుకొని నడవమనలేదని తనతో పాటు తలెత్తి కలిసి నడవమన్నాడు, ఇద్దరూ కుల నిర్మూనలకు స్త్రీల విద్యాభివృద్ధికోసం సమాజంతో పోరాడి,ఎన్నో అవమానాలకు గురయ్యారన్నారు. నేడు మనం వారిని జ్ఞాపకం చేసుకునే ఆదర్శ సంఘసంస్కర్తలుగా ప్రముఖులుగా చరిత్ర లోనిలిచిపోయారన్నారు. చదువుకుని ఉద్యోగాలు చేస్తూ తమ సంపాదనతో గౌరవంగ హుందాగ దర్జాగ జీవిస్తున్న ప్రతీ మహిళా పూజించాల్సిందే అన్నారు.తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయిపూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవిని గోపాల కృష్ణ,బడుగు జీవన్, పానుగుంటే బాన్‌వెస్లీ, తెలుగ తోటె, జెట్టి జోసెఫ్, ప్రముఖ న్యాయవాది కట్ట కూర్నేలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోండి

- మైనింగ్ అధికారులను కోరిన పర్రె కోటయ్య

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని దుండివారిపాలెం యాజలి పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని చర్యలు తీసుకోవాలని జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చర వినయ్‌రాజు భూగర్భ గనుల శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ నేపధ్యంలో ఆ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ స్నేహ శుక్రవారం అక్రమ ఇసుక తవ్వకాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. వారితో పాటు పర్రె కోటయ్య, వినయ్‌లు ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను చూపించి నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

జంగం శామ్యూల్ మృతి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరు జిజి హెచ్‌లో చికిత్స పొందుతూ కామ్రేడ్ జంగం శామ్యూల్ (45)శుక్రవారం ఉదయం చనిపోయారు.కామ్రేడ్ శామ్యూల్ మొదట బాపట్ల ప్రాంతంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తూ అక్కడ యూనియన్‌ని ఏర్పాటు చేసి యూనియన్ నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.అనంతరం గుంటూరు జిల్లా కేంద్రంలో కేవీపీఎస్‌లోను సిఐటియులోను పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారు.తదుపరి ఆర్టీసీలో ఉద్యోగం రావడంతో బాపట్ల డిపోలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు.ఆర్టీసీలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఆ ప్రాంతంలో వివిధ రంగాల కార్మికులు ఉద్యోగుల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ఆ కామ్రేడ్ శామ్యూల్ కృషి మరువలేనిదని పలువురు కొనియాడారు. రోడ్డు ప్రమాదానికి గురై కామ్రేడ్ శామ్యూల్ చనిపోవడం బాధాకరంమని పలువురు విచారం వ్యక్తం చేశారు. శామ్యూల్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఆ కామ్రేడ్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

కిషోర్ బాలికల సంరక్షణపై జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కిషోర్ బాలికల సంరక్షణపై తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని ఇన్చార్జి ప్రధానోపాధ్యయరాలు ఉమామహేశ్వరి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నాడు కిషోరి వికాసం బంగారు బాల్యం పై గ్రామస్థాయి కమిటీ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. బాల్య వివాహాలు బాలికల లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో మోసాలు తదితర వాటిపై చర్యలు తగు జాగ్రత్తలు పై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దర్శి నాగమణి హై స్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం. ఎన్. ఉమామహేశ్వరి వి.వో ఏ ఎన్ మాధవి లత, వీఆర్వో దాసరి శ్రీనివాసులు అంగన్వాడీ టీచర్లు సిహెచ్ మరియమ్మ ఎం నాగేంద్రం అరుణ, అంజమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : భారత దేశపు మొట్ట మొదటి తొలి ఉపాధ్యాయుని, ఆడపిల్లల కోసం మొదటగా పాఠశాలను స్థాపించటానికి జ్యోతి సావిత్రి భాయి పూలే కృషి కారణమని జిల్లా బాలల సంక్షేమ కమిటి చైర్ పర్సన్ వేము రామాంజనేయులు అన్నారు. పీవీ ఆర్ బాలికల హైస్కూల్‌లో గురువారం ఆమె జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె సేవలను కొనియాడారు. జిల్లా ప్రొబేషన్ అధికారి పి బాల ప్రభాకర్, పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం ఎ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు రైజ్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-చీమకుర్తి : జెపిఆర్ యూనివర్సిటీ చెన్నైలో జరిగిన మహిళా వాలీబాల్ పోటీల్లో జేఎన్టీయూ యూనివర్సిటీ పోటీల్లో 12 మందిలో రైస్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని కృష్ణ సాయి గ్రూప్ సెక్రటరీ శిద్ధా హనుమంతరావు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ.వి. భాస్కర్ మాట్లాడుతూ జేఎన్టీయూలో 12 మంది గ్రూపులో రైస్ కృష్ణ సాయి కి చెందిన విద్యార్థినిలు పాల్గొని గ్రూపులో స్థానం సంపాదించడం చాలా ఆనందదాయకంగా ఉందని మీరు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొని విజేతలుగా నిలవడం చాలా బాగుంది అన్నారు. తదనంతరం వీరికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల :
విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆకాక్షించారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని,ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.విద్యార్థుల్లో ఉండే ప్రతిభ,నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. విద్యార్థులను ఇంజనీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందని,అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు. జిల్లాలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని,వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఇంజినీర్లు,వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని,ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని,దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను,సైంటిస్టులు గాను ఎదిగి మార్స్ నే జయించాలని కోరారు.పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కొత్తదనం తెలుసుకొని, మీలోని ప్రతిభా పాటవాలను వెలికితీయాలన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని,మీలో ఉన్న ప్రతిభకు మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని,మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా మరింత ముందుకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా నుండి మొత్తం 25 మండలాల నుండి 175 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొని మొత్తంగా 75 ప్రాజెక్టులను ఏర్పాటుచేసి సులభతరంగా వివరించారు.జిల్లాలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించిన ఆయన అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ పురుషోత్తం,ఉప విద్యాశాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు,జి.వెంకటేశ్వర్లు,మండల విద్యాశాఖ అధికారులు డి.ప్రసాదరావు, నిరంజన్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ,సైన్స్ కో-ఆర్డినేటర్లు ఎ.శ్రీనివాసరావు,పవని భాను చంద్ర, వై.వై రావు, సికిందర్ మీర్జాన్ వివిధ మండలాల ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ, జనసేన కర్లపాలెం అధ్యక్షుడు శ్రీకృష్ణ,కారుమూరి అంజనేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-మార్కాపురం : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శమని బీసీ జాతీయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, యార్డు మాజీ డైరెక్టర్ పీఎల్పి యాదవ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భముగా బీసీ భవన్లో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా వికాసానికి కృషిచేసిన సావిత్రిబాయి మహనీయురాలని అన్నారు. నాగ్పూర్ మహానగరంలో 11 పాఠశాలలను మహిళల కోసం ఏర్పాటుచేసిన ఘనత ఆమెదే అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు ఐ రంగస్వామి గౌడ్, లిలి టిపి వెంకటేశ్వర్లు, జి రమణ. నాగార్జున, శివప్రకాష్, రాంబాబు, నాగం రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో తప్పులను సరిచేయాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హాజీపురం, సీతారాంపురం, కూటాగుండ్ల, ముప్పాళ్లపాడు, గ్రామ సచివాలయాల్లో ఎస్సీ కుల గనన జాబితాలను పరిశీలించిన భారత రాజ్యాంగ పరిరక్షణ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల అనంతరం సచివాలయ అధికారులతో మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో అవకతవకలు జరిగాయని ఎస్సీ,మాల, హిందూ,దుబదులుగా ఎస్సీ మాల క్రిస్టియన్ గా చేర్చడం జరిగింది.అలాగే మాల కులం బదులు మాదిగ కులం చేర్చడం జరిగింది.దయచేసి అధికారులు సహకరించి తప్పులను సరిచేయాలని తెలియజేయడం జరిగింది.

యూనియన్స్ కోఆర్డినేషన్ సమావేశంలో బీటీఏ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోని యూనియన్స్ కోఆర్డినేషన్ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పాల్గొన్న బిటిఏ జిల్లా ప్రెసిడెంట్ దద్దాల శ్రీనివాసులు మరియు జనరల్ సెక్రెటరీ వేల్పూరి మాధవరావు, పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రమోషన్స్ మరియు 2017 ఎకనామిక్స్ హిందీ (1) తెలుగు (2) భర్తీ చేసే అంశం మీద సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అన్ని ప్రమోషన్స్ లో మెరిట్ కం రోస్టర్ విదిగా పాటించాలని బిటిఏ ప్రకాశం పక్షాన చెప్పడమైనది.

మిరపలో తెగుళ్ల నివారణకు సూచనలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మిరపలో తెగుళ్ల నివారణకు రైతులు తగుచర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి ప్రత్యూష తెలిపారు.

శుక్రవారం ఆమె మండలంలోని మాచవరం, కండ్లగుంట గ్రామాలో ఆమె పర్యటించారు. మిరపలో తామర పురుగు నివారణకు వేపనూనె 10000 పీపీఎంను పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ఎకరానికి పసుపు, నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా తెగుళ్ల నివారణకు రిజెంట్ పురుగు మందును ఎకరానికి 50 ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. మొక్కలకు కాలిష్యం, జింకు, బోరాన్ వంటి సూక్ష్మదాతువులను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాకుడు కృష్ణ, ఉద్యాన సహాయులు పద్మిని పాల్గొన్నారు.

పాలిట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య
- సీపీఐ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో మహిళలకు చదువు చెప్పి, చైతన్యవంతం చేయటంలో సావిత్రిబాయి పూలే ముందు వరుసలో ఉంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఈశ్వరయ్య మాట్లాడుతూ భర్త జ్యోతిరావు పూలే సహకారంతో దేశంలోని మహిళలకు, అణగారిన వర్గాల ప్రజలకు విద్య ద్వారా చైతన్య పరిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాకుండా దేశంలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలను, చాందసవాదాలను, సనాతన ధర్మ వాదాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఎన్నో అవమానాలు ఎదురైన ప్పటికీ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడిన మహిళా మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శ నీయమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవటమే కాకుండా ఆమె చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు. సతీ సహగమనాలను పోరాటమే కాకుండా, ఒంటరి మహిళలకు పెళ్లిళ్లు చేసి ఆదర్శవంతంగా నిలిచారన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ చరిత్రలో ఎవరు తెలిపిన చెరిగిపోదని, సావిత్రిబాయి పూలే సేవలను, వీరోచిత పోరాటాలను ప్రజలు గుర్తించారని, అందుకే నేడు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాల్లో నిర్వ హిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జనవరి 3వ తేదీన నిర్వహించాలని ప్రకటించటం ఆహ్వానిం చదగ్గ విషయం అన్నారు. జాతీయ స్థాయిలో జనవరి మూడో తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావ్, కె. వీరారెడ్డి, వి హనుమారెడ్డి, ఆర్ రామకృష్ణ, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, ఎస్ డి సలార్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆహ్లాదం మానసిక ఉల్లాసం కోసం క్రీడలు చక్కగా దోహద పడతాయని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అన్నారు. లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా ప్రకాశం, బాపట్ల జిల్లాలోని అంధులకు స్థానిక డీఆర్ఎం పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, మెప్మా పీడీ టి రవి కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, బీసీ సంక్షే మాధికారి అంజలా, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఆదిలక్ష్మి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ధన లక్ష్మి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, పాఠశాల గేమ్స్ సెక్రటరీ మహమ్మద్ హీజీర బేగంలు అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతుల జెడీ, నిర్వాహణాధికారి జి అర్చన,, పలు పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ తరపున ముగ్గురు మహిళాప్రధానోపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు జింక వెంకటేశ్వర్లు బియస్ నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లా నయాగర్ గ్రామములో సామాన్య రైతు కుటుంబంలో 1831 జనవరి 3వ తేదీన జన్మించింది ఆమె చిన్న వయసులోనే జ్యోతిరావు పూలేతో వివాహం జరిగినది ఆమె నిరక్షరాస్యురాలు తన భర్త అయిన జ్యోతిరావు పూలే దగ్గర విద్య నేర్చుకొని మహిళా ఉద్యమానికి సారధిగా ఉండి ఈమె విద్య నేర్చుకోవడమే కాకుండా ఎంతోమంది అనగారిన మహిళలు విద్య నేర్చుకుంటే సమాజం బాగుంటుందని సామాజికంగా భార్యాభర్తలు కలిసి ఎంతో కృషి చేశారన్నారు. సన్మాన గ్రహీతలు కొండా లక్ష్మీదేవి ముల్లపాడు గంజి వీరభద్రయ్య హై స్కూల్, బొరెడ్డి అనురాధ గిద్దలూరు బాలురు హై స్కూల్, నాగ దాసరి మంజూరేఖ కేవస్ పల్లి హైస్కూల్, ఉపాధ్యాయులు టీకేవస్ ప్రసాదు టీవీ నారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మొరిపిచ్చయ్య, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రంగనాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం విజయవంతం చేయండి : అప్పిశెట్టి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఈ నెల 5 వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం విజయవంతం చేయాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు. ఒంగోలు టౌన్ ముంగమూరు డొంక జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివి శివారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలసి ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పివి శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి హిందూ తప్పకుండా సమావేశానికి హాజరు కావాలని, హిందూ ఐక్యతను చాటి చెప్పవలసిన అవసరం ఏర్పడిందని,అంతే కాకుండా జిల్లా లోని ప్రతి బీజేపీ నాయకుడు,కార్య కర్త హైందవ శంఖారావం విజయవంతం చేయడంలో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జివి నారాయణ, గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్,నాయకులు పాల్గొనడం జరిగింది.

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యాశాఖధికారిని కె.శర్వాణీ మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-దర్శి : దర్శి కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎర్రంశెట్టి అరుణ మాట్లాడుతూ మహిళల విద్య కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కనబరిచిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, ప్రతి సంవత్సరము కేజీబీవీలో సావిత్రిబాయి పూలే వేడుకలు జరుపు కుంటున్నామని కేజీబీవీ స్కూల్లో జరుపుకోవడం ఆనందంగా ఉందని అరుణ అన్నారు. సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా బహుజన రచయిత ఎం ఈ ఎఫ్ నాయకులు అట్లూరి రామారావు మాట్లాడుతూ విద్య కోసం గాంధీ విద్యాలయం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని కోరారు. ప్రతి సంవత్సరం జయంతి రోజును రాష్ట్ర పండుగగా నిర్వహించాలని వివరించారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని రామారావు తెలిపారు. .ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని కోటేశ్వరరావు ఉన్నారు. సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848, జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కేజీబీవీ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేజీబీవీ స్కూల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయినీలకు అట్లూరి రామారావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కేజీబీవి స్కూల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయి నీలకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు శాలువాలు కప్పి పూలదండలు వేసిఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె కరుణమ్మ,ఎన్ టి రత్నకుమారి, మెర్సినయాని, టి హేమలత, ఎస్కే మస్తాన్ బి, టి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ఎంఎన్‌డీకే హై స్కూల్ నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగినది. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులైన కీర్తి, నాగమణిలను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు వేముల వీరయ్య ఉపాధ్యాయునీలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపేందుకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు.

మహిళా విద్యకు తొలి వెలుగు..

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆధునిక భారత చరిత్రలో ధ్రువతార, ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణీ సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదిన సంద ర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి. గొప్పరచయిత్రి, స్త్రీ పురుషులు కుల మతాలకతీతంగా విద్యను అభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలని, అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రబాయి పూలే అన్నారు. శుక్రవారం బాలికల విద్య అనగానే ప్రపంచానికి మాలాలా పేరు గుర్తుకొస్తుంది. కానీ బాలికల విద్య కోసం జీవితాన్ని అర్పించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె సామాజిక విప్లవ మూర్తి ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ, గొప్ప సృజన శీలిగా, స్ఫూర్తి దాయనిగా ఎదిగిన నాయకురాలు అన్నారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి పూలే ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగుందుతూనే ఉంటుంది అన్నారు.

సావిత్రిబాయి చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలి

నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రని పాఠ్యాంశంగా పెట్టాలని, ఆమె జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడారు.

ముప్పాళ్లపాడులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పాళ్లపాడులో గ్రామ రెవెన్యూ సదస్సు శుక్రవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని 27 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారంభించారన్నారు. అందుకు కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు దిరిసనం హనుమారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి,మరియు రెవెన్యూ అధికారులు,సర్వేయర్ కాకర్ల రమణయ్య,వీఆర్వో బెంజిమాన్, గ్రామ సర్వేయర్ అధికారి శ్రీనివాసరెడ్డి, దేవదాయ శాఖ ఈవో శంకర్, అంగన్ వాడి టీచర్స్, మహిళలు, అర్జీదారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిరప పంటను పరిశీలించిన అధికారి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రౌతుపల్లి గ్రామంలోని మిరప పంటను శుక్రవారం ఉద్యాన శాఖ అధికారిని విష్ణు ప్రియ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మిరప పంటలో తామర పురుగు మరియు తెల్ల దోమ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. పురుగుల నివారణ కోసం పొలంలో ఎకరాకు 30 నుంచి 40 బులుగు మరియు పసుపు రంగు జిగురు అట్లను ఏర్పాటు చేసుకోవాలి. వీటి నివారణ కోసం పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్‌లను పిచికారి చేయాలని సూచించారు. అలాగే సిలింద్రాల వల్ల వచ్చే ఆకుమచ్చ, కాయ మచ్చలు తగ్గించడం కోసం ఎం45ను పిచికారి చేయాలని సూచించారు. కాయ కుళ్ళు వ్యాప్తి చెందకుండా 1ఎంఎల్ ప్రోపికోనాజిల్ లేదా 0.5 ఎంఎల్ డైఫెన్ కొనజోల్ లేదా 2.5జీఎం సాఫ్ మందులను లీటర్ నీటిలో కలిపి ఒకటి మార్చి ఒకటి వారం రోజుల వ్యవధి లో పిచికారి చేయాలి అని సూచించారు.సూక్ష్మ పోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు అలాగే మల్టీ కె, 19:19:19లను మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో బొబ్బర తెగులు ను నియంత్రించడానికి సమీకృత తెగులు నిర్వహణ చేపట్టాలి అని సూచించారు. తాలు కాయలు రాకుండా నాటివో లేదా హెక్సకొనెజాల్ మందులను పిచికారి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో, రైతు సేవ కేంద్ర సిబ్బంది హనుమంతు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్‌ని సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నెల్లూరు జిల్లా పరికుంటపాడు గ్రామంలో పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ నీ శుక్రవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సందర్శించారు. వరికుంట పాడులో కోల్డ్ స్టోరేజ్‌లో శీతలీకరణ వ్యవస్థలు, గోడల నిర్మాణం గురించి వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకాంత్ విద్యార్థులకు వివరించారు. వింజమూరు గ్రామంలో దాల్ మిల్ లో ప్రాసెసింగ్ కన్వేయర్ సిస్టమ్ ఆటోమేటిక్ గ్రేడింగ్ యూనిట్ గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శ్రీకాంత్, ఝాన్సి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- ప్రైవేట్ విద్యా సంస్థలపై కొరవడిన పర్యవేక్షణ
- కాలం చెల్లిన బస్సులు, వయోవృద్ధ డ్రైవర్లతో బస్సుల నిర్వహణ
- స్కూల్ బస్సుల సామర్థ్యాలను పరిశీలించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్

విశాలాంధ్ర-దర్శి : ప్రవేట్ విద్యాసాస్థల యాజమాన్యాలు కాలం తీరిన వాహనాలను ఉపయోగిస్తూ, వయవృద్ధులైన డ్రైవర్లతో ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నెబోయిన రామాంజనేయులు ధ్వజమెత్తారు. దర్శి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గత మూడు నెలల్లో మూడుసార్లు పిల్లలతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయన్నారు. అదృష్టవశాస్తూ అందులో ఉన్నపిల్లలకి ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం బస్సుల నిర్వహణ నిర్వహించని ప్రైవేటు విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా రవాణా శాఖ అధికారిని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ దర్శి నియోజకవర్గ కార్యదర్శి జి.స్టాలిన్, పొదిలి మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు బెంజిమెన్, సురేంద్ర, కిరణ్, ప్రజ్వల్ అరవింద్, దర్శి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు శాఖ మంత్రి దృష్టికి సమస్యలు

విశాలాంధ్ర-తాళ్లూరు : విద్యుత్ శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్ ను తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు గురువారం ధేనువు కొండ గ్రామంలో కలిసారు. తాళ్లూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పలు విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దర్శి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సహకారంతో పలు సమస్యలు పరిష్కరించుకున్నామని, ఇంకా మండలంలో చీమకుర్తి రోడ్డులో నిలచిపోయిన సబ్ స్టేషన్‌ను పూర్తి చేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తగిన చర్యలకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఏనుగంటి

విశాలాంధ్ర-పిసీపల్లి : పిసీపల్లి మండలం గుదేవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగంటి శ్రీను టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏనుగంటి శ్రీను రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వ రశీదును అందుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఏనుగంటి శ్రీను పనితీరు సేవాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అభినందించారు.

తప్పులు సవరణ చేయని రెవెన్యూ సభలు ఎందుకు ?

తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చిన రైతులు

విశాలాంధ్ర-తాళ్లూరు : అనేక సార్లు గ్రామ రెవిన్యూ సభలు జరుపుతున్నారు వెళ్తూ న్నారు. కాని రైతులు సమస్యలు పరిష్కరించలేని రెవిన్యూ గ్రామ సభలు ఎందుకు అని రైతులు తహసీల్దార్ సంజీవ రావును అడిగారు. శివ రామపురం గ్రామంలో గురువారం రెవిన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవ రావు మాట్లాడుతుండగా గతంలో రీ సర్వే జరిగిన సమయంలో దాదాపు 400 నంబర్ల లో విస్తీర్ణాలు తేడాలు రావటంతో రెవిన్యూ రికార్డులు తప్పులు తడకగా తయారు అయ్యాయని రైతులు సభ దృష్టికి తెచ్చారు. దీంతో బ్యాంకులలో అప్పులు పుట్టటం లేదని కనీసం రుణాలు సైతం రీ షేడ్యూల్ కావటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో ఇక్కడ పనిచేసిన గ్రామ సర్వేయర్ నిర్వాహకం వలననే ఈ తప్పులు జరిగాయని చెప్పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవ రావు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఒక కమిటీని వేసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాస రావు, విఆర్డీఓ చంద్రశేఖర్ రావు, గ్రామ సర్వేయర్ శ్యామ్ , మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, తిరుపతి స్వామి, రామ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఎస్సీ కాలనీ...అస్తవ్యస్తంగా డ్రైనేజీలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని మాచవరం మాలపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లన్ని దుర్గంధం వెదజల్లుతున్నాయి. పేరుకు సీసీ రోడ్లు ఉన్నా, ఆ రోడ్ల వెంబడి నడిచి వెళ్లాలన్నా, ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కచ్చా డ్రైన్లుకూడా లేకపోవడంతో రోడ్ల వెంబడి మురుగు పేరుకుపోతోంది. ఈ మురుగు సమస్య కాలనీల్లో వివాదాలను రాజేస్తోంది. కూటమి ప్రభుత్వం అయినా పూర్తిస్థాయిలో సిమెంట్ సైడు కాలువలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. మండలంలోని మాచవరం గ్రామంలోని కొంగళవాగు మాలపల్లెను మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారు. ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది. ఆ కాలనీల్లో ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇంచుమించు ఐదు వందల మంది జనాభా ఉన్నారు. వారికి ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉంది. వర్షం వచ్చి ప్రతిసారి కాలనీలో నీరు నిలిచి ఇబ్బంది పడేవారు ప్రస్తుతం ప్రధాన దారుల్లో సీసీ రోడ్లు వేసినా సైడ్ డ్రైన్లు అసలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఇళ్లలోని మురుగు బయటకు పోలేని పరిస్థితి ఇక వర్షం ఇచ్చిన సమయంలో సీసీ రోడ్ల వెంబడి మురుగు నీరు నిలిచి కాలనీ మొత్తం దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఈ కాలనీలో తరచూ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇక మురుగునీటి సమస్యతో కాలనీలో తరచూ వివాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారంగా కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.